క్లుప్తంగా

దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయంలో వేలం



బహిరంగ వేలం నిర్వహిస్తున్న అధికారులు

కనగల్: మండలంలోని దర్వేశిపురం స్టేజి వద్ద గల రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద సంవత్సరం పాటు వివిధ వస్తువుల విక్రయానికి హక్కులను కల్పించేందుకు మంగళవారం టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించారు. కిరాణం, బొమ్మలు, గాజుల విక్రయానికి రూ.9 లక్షల 40 వేలకు నిడమనూరు మండలం గుంటిపల్లి గ్రామానికి చెందిన గుండా నాగరాజు టెండర్ దక్కించుకున్నారు. కొబ్బరి కాయలు, మిఠాయిలకు సరైన వేలం రానందున ఈనెల 30వ తేదీకి వాయిదా వేసినట్లు ఆలయ ఈఓ జల్లెపల్లి జయరామయ్య తెలిపారు. కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ బి.సుమతి, చీదేటి వెంకట్‌రెడ్డి, జినుకుంట్ల చంద్రయ్య, జి.నాగేశ్వర్‌రావు, కూసం ఉపేందర్ రెడ్డి, ఎస్.ఆంజనేయులు, జె.నాగరాజు, రాజయ్య, శ్రీకర్, ఎం.నాగరాజు పాల్గొన్నారు.

నేటి నుంచి కేవీఆర్ కప్ క్రికెట్ పోటీలు ప్రారంభం

నల్లగొండ : పట్టణంలోని ఎన్జీ కళాశాలలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి (కేవీఆర్) పేరు మీద బుధవారం నుంచి జనవరి 12వరకు కేవీఆర్ కప్ సీజన్–1 క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు కేవీఆర్ అభిమాన సంఘం అధ్యక్షుడు నంద్యాల వీరబ్రహ్మానందరెడ్డి తెలిపారు. మంగళవారం ఎన్జీ కళాశాలలో కేవీఆర్ కప్ నిర్వాహకులు గుండెగోని సాయి, పుట్టా రాకేష్, ఉమర్ షరీఫ్, షేక్ జహంగీర్ బాబా, నరేందర్ యాదవ్‌తో ఆయన కలిసి క్రికెట్ పోటీల ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ పోటీలను బుధవారం నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో 70జట్లు పాల్గొంటాయని, గెలుపొందిన విజేతకు ప్రథమ బహుమతిగా రూ.లక్ష, ద్వితీయ బహుమతి రూ.50వేలు, 3వ బహుమతి రూ.30వేలు, 4వ బహుమతి రూ.20వేలు అందజేయనున్నట్లు తెలిపారు. వారి వెంట పార్టీ నాయకులు నల్లగొండ అశోక్, అజయ్‌గౌడ్ ఉన్నారు.

విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేత



విద్యార్థిని భావనకు ల్యాప్‌టాప్ అందజేస్తున్న సోమలింగం

చిట్యాల : మండలంలోని సుంకెనపల్లి గ్రామానికి చెందిన నిరుపేద యాకారి యాదయ్య –ఉమారాణిల కూతురు భావన క్యాట్–2024లో ర్యాంకు సాధించింది. ఆమెకు ఉత్తరాఖండ్‌లోని ఖరగ్‌పూర్ యూనివర్సిటీలో ఐఐఎంలో సీటు లభించింది. ఈ సందర్భంగా భావనకు మండలంలోని ఏపూరు గ్రామంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో సౌమ్య విద్యామందిర్ హైస్కూల్ కరస్పాండెంట్ తాటి సోమలింగం ల్యాప్‌టాప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సోమలింగం మాట్లాడుతూ.. ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి చదవడంతోనే ఉన్నత స్థానాలకు చేరుకుంటారన్నారు. ఐఐఎంలో సీటు సాధించిన భావనను ఆయన అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రవీందర్, ఉపాధ్యాయులు నరేష్, యాదయ్య, యాదగిరి, ఉమాశంకర్, రమేష్, జావేద్, శేఖర్, మమత, కవిత పాల్గొన్నారు.

క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

చిట్యాల : క్రైస్తవుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకటరెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి పట్టణంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ సందర్భంగా నిర్వహించిన విందు భోజనం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విజయ, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, సీసీటీ చైర్మన్ పోకల అశోక్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, సిలివేరు శేఖర్, కరుణమూర్తి, బాలరాజు, ఏలియా, విజయ్, రంజిత్, శాంసన్, ఏలిశారాజు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం

చిట్యాల : మండలానికి సాగునీరు అందించే ధర్మారెడ్డిపల్లి కాల్వకు రూ.129కోట్లు, పిల్లాయిపల్లి కాల్వలకు రూ.95కోట్లతో విస్తరణ మరమ్మతులకు నిధులను కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని ఉరుమడ్లలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కోనేటి యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పట్ల జనార్దన్, నాయకులు జన్నపాల శ్రీను, ఉయ్యాల నరేష్, పాకాల దినేష్, కురుపటి లింగయ్య, రమేష్, గోపాల్ పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలి

- ఎస్పీ శరత్‌చంద్ర పవార్



నల్లగొండ క్రైం : ట్రాఫిక్ సిబ్బందికి సూచనలు చేస్తున్న ఎస్పీ



చిట్యాల : పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నల్లగొండ క్రైం : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిరోజూ డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించాలన్నారు. వాహనదారులకు ట్రాఫిక్‌పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం 22మంది సిబ్బందిని నియమించగా ఇందులో ఐదుగురు మహిళలు ఉన్నట్లు తెలిపారు. పట్టణంలోకి భారీ వాహనాలు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అతివేగం, రాంగ్ రూట్, మద్యం తాగడం, త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ వంటి తప్పిదాల వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలని, రోడ్డుపైన వాహనాలు పార్కింగ్ చేయరాదని, నిర్దేశించిన చోటే వాహనాలు నిలపాలన్నారు. ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో పట్టణ ప్రధాన కూడళ్లు, ట్రాఫిక్ రద్దీ ఉండే ప్రాంతాలు మ్యాప్ ద్వారా పరిశీలించారు.

ప్రజలకు అవగాహన కల్పించాలి : ఎస్పీ

చిట్యాల : కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలోపేతం చేసేందుకు గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, సైబర్ నేరాలపై, డయల్ 100 వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్పీ శరత్‌చంద్రపవార్ అన్నారు. చిట్యాల పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. చిట్యాల పరిధిలో ఇటీవల జరిగిన నేరాల, హైవేపై భద్రత, రోడ్డు ప్రమాద వివరాలను ఆయన చిట్యాల తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దొంగతనాలు జరగకుండా పోలీస్ సిబ్బంది నిరంతరం పెట్రోలింగ్ చేయాలన్నారు. పాత నేరస్తులపై నిఘా పెట్టాలని, అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి, జూదం, ఇసుక, పీడీఎస్ బియ్యం రవాణా జరగకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సత్వర న్యాయం అందేలా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ శివరాం రెడ్డి, నార్కట్‌పల్లి సీఐ నాగరాజు, ఎస్ఐ ధర్మా, సిబ్బంది ఉన్నారు.

పకడ్బందీగా ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన

- అదనపు కలెక్టర్ శ్రీనివాసులు



నకిరేకల్ (శాలిగౌరారం) : అడ్లూరులో సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాసులు

నకిరేకల్ (శాలిగౌరారం) : జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ శ్రీనివాసులు అన్నారు. శాలిగౌరారం మండలంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన సర్వేను ఆయన మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని అడ్లూరు, గురుజాల గ్రామాలలో దరఖాస్తుల పరిశీలన పనితీరును పరిశీలించి సిబ్బంది సూచనలు చేశారు. ప్రణాళికబద్ధంగా దరఖాస్తుల పరిశీలన చేపట్టాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 3.62లక్షల ప్రజాపాలన దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 71625 దరఖాస్తులు మున్సిపాలిటీలలో ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 1.82లక్షల ప్రజాపాలన దరఖాస్తులను ఇందిరమ్మ ఇళ్ల కోసం ఆన్‌లైన్ పరిశీలన జరిపినట్లు తెలిపారు. ఈనెలాఖరు వరకు దరఖాస్తుల పరిశీలన పూర్తిచేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. సిబ్బంది విధుల పట్ల అలసత్వాన్ని ప్రదర్శిసే చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట మండల ప్రత్యేక అధికారి మాన్యానాయక్, తహసీల్దార్ యాదగిరి, ఎంపీఓ పద్మ, సిబ్బంది ఉన్నారు.

మండల కమిటీ ఎన్నిక

తిప్పర్తి : మండల కేంద్రంలో మంగళవారం రేషన్‌డీలర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆ సంఘం మండల కమిటీని జిల్లా అధ్యక్షుడు పారేపల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షుడిగా రావుల లింగస్వామి, కార్యదర్శిగా నెమలి శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారిగా కారే శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో డీలర్లు సూర్యం, సత్తిరెడ్డి, వెంకటేశ్వర్లు ఉన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు వరం

- శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి



నల్లగొండ టూటౌన్: సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేస్తున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిదని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందిన 39మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన రూ.13లక్షల 96వేల చెక్కులను మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. సీఎం సహాయ నిధి నిరుపేద ప్రజలకు ఆసరాగా నిలుస్తుందన్నారు.

చిట్యాల : మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురికి సీఎంఆర్‌ఎఫ్ నుంచి మంజూరైన చెక్కులు ఆ గ్రామంలో మంగళవారం రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు కోనేటి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, పాకాల దినేష్, కురుపటి లింగయ్య, గుత్తా రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్, శంకర్, పాండు, లింగయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే మందుల సామేల్



నకిరేకల్ (శాలిగౌరారం) : కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

నకిరేకల్ (శాలిగౌరారం) : తెలంగాణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మంగళవారం శాలిగౌరారం మండల కేంద్రంలో నిర్వహించిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేసి మాట్లాడారు. గడిచిన ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన మాటకు కట్టుబడి ప్రజాపాలనను అందిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో బలోపేతం చేసి అగ్రగామిగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు నడుస్తుందన్నారు. గత బీఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రం అనేక రకాలుగా నష్టపోయిందని, మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్‌ఎస్‌కు అప్పగిస్తే దోపిడీ పాలనకు తెగబడిన నాటి పాలకులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నాశనం చేసి అప్పుల తెలంగాణగా మార్చారన్నారు. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ మండల కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ యాదగిరి, ఎంపీఓ పద్మ, పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, సీనియర్ నాయకులు పాదూరి శంకర్‌రెడ్డి, అన్నెబోయిన సుధాకర్, చాడ సురేశ్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ మండల, నియోజకవర్గ నాయకులు, పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించి సమ్మె విరమింపజేయాలి



ఒంటికాలిపై నిలబడి నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

నల్లగొండ టౌన్ : తమ సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మోల్గూరి కృష్ణ, బొమ్మగాని రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం 15వరోజు సమ్మెలో భాగంగా కలెక్టరేట్ వద్ద ఇంటికాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమ్మెకు నాయకులు కుర్షిత్‌మియా, వెంకులు, ఏడుకొండలు, వెంకన్న, అంజయ్య, లక్ష్మమ్మ, వీరస్వామి, రవినాయక్, నారి ఐలయ్య, నరేష్, శంకర్, నాగయ్య, నాగమణి తదితరులు మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు క్రాంతికుమార్, మహేందర్, చంద్రశేఖర్, గుమ్మల మంజుల, నీలాంబరి, వసంత, సావిత్రి, కొండయ్య, వెంకటకృష్ణ, గిరిధర్, శ్రీనివాసులు, మొహిజ్‌ఖాన్, భిక్షమాచారి, నాగరాజు, రవి పాల్గొన్నారు.

సంక్షేమాన్ని విస్మరిస్తున్న కేంద్రం

మునుగోడు : కేంద్ర ప్రభుత్వం రైతన్నల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండా శ్రీశైలం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ పత్రాలను పార్టీ ఆధ్వర్యంలో దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. మూడు ఏళ్ల క్రితం మోదీ ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా మూడు నల్లచట్టాలను తీసుకొచ్చి రైతు సంఘాలు, వివిధ పార్టీల ఆందోళనతో వెనకీ తగ్గి మళ్లీ వాటిని అమలు చేసేందుకు కుట్రలు పన్నుతుందన్నారు. కార్యక్రమంలో మల్లేష్, ముత్యాలు, లింగస్వామి ఉన్నారు.

మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుంది

- ఎమ్మెల్యే వేముల వీరేశం



కేతేపల్లిలో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్ : పద్మశాలి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

కేతేపల్లి : మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలో 45మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.45,05,220 కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. ఎన్నికల సమయంలో మహిళకు ఇచ్చిన హామీలను ఒకొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు. సంక్రాంతి నాటికి రైతు భరోసా అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎన్‌డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్త మంజులమాధవ రెడ్డి, తహసీల్దార్ ఎస్.మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్లు ఎం.పరుషయ్య గౌడ్, ఎస్‌కే.లతీఫ్, బయ్య ముత్తయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్, జటంగి వెంకటనర్సయ్యయాదవ్, ఎం.వెంకట్రాంరెడ్డి, మట్టి సాల్మన్, సీబీ ప్రసాద్, ప్రవీణ్, రవి పాల్గొన్నారు.

క్రైస్తవుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కట్టంగూర్ : క్రైస్తవుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. క్రిస్మస్ సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో అధికారికంగా స్థానిక క్రైస్తవులకు ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం క్రైస్తవులకు కేక్ తినిపించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్ రావు, డీటీ సుకన్య, ఆర్ఐ కుమార్‌రెడ్డి, ఎంపీఓ చలపతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, మాజీ జెడ్పీటీసీ సుంకరబోయిన నర్సింహ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారు కృష్ణయ్య, బూరుగు శ్రీను, ధార భిక్షం, మిట్టపల్లి శివ, ఐతగోని నర్సింహ, పాస్టర్‌లు మర్రి రాజు, అబ్రాహామ్, యేసు రాజు, యహోవాదాసు, డేవిడ్, యాకూబ్ ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నకిరేకల్ : పద్మశాలి సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను స్థానికంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి, జిల్లా అధ్యక్షుడు పొట్టబత్తుల సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి యాదగిరి, పద్మశాలి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మూడుదుడ్ల కృష్ణమూర్తి, బోనగిరి యాదగిరి, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం

నల్లగొండలో ఈనెల 28, 29, 30తేదీల్లో జరిగే టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలకు రావాలిని ఆ సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానికంగా ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఆహ్వాన పత్రం అందజేశారు. ఎమ్మెల్యే కలిసిన వారిలో సంఘం జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు టి.నర్సింహామూర్తి, కె.శ్రీనివాస్, రవికుమార్, జయసాగర్, రవీందర్, లింగాల నగేష్, హరికృష్ణ, చంద్రశేఖర్ ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఆర్టీసీ నాయకులు

తెలంగాణ ఆర్టీసీ ఐఎన్‌టీయూసీ నల్లగొండ రీజినల్ కమిటీ నాయకులు నకిరేకల్‌లో ఎమ్మెల్యే వేముల వీరేశంను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సంఘం రీజినల్ అధ్యక్షుడు ఎస్.భాస్కర్, కార్యదర్శి యారచంద్రయ్య, ఎఎన్‌రెడ్డి, అజీజ్, ఏసోపు, వెంకన్న, మోహన్, భిక్షం, రవి, వినయ్, శంకర్ ఉన్నారు.

అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి



కట్టంగూర్ : మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

కట్టంగూర్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన అనుచిత వ్యాఖ్యలపై దేశ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బడుగు, బలహీన, అట్టడుగు వర్గాల ప్రజలందరికీ సమన్యాయం జరిగేందుకు కృషిచేసిన అంబేద్కర్ పట్ల రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన కేంద్ర మంత్రి అమిత్‌షా అవహేళనగా మాట్లాడటం యావత్ దేశప్రజలను అవమానపరచడమేనని అన్నారు. సమావేశంలో మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, చిలుముల రామస్వామి, మురారి మోహన్, ఇటుకల సురేందర్, కట్ట బక్కయ్య, జాల రమేష్, ఊట్కూరు యాదయ్య, కొండూరు సత్తయ్య, గడగోజు రవీంద్రాచారి, సుజాత, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం

కనగల్ : రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై కేంద్రం హోంమంత్రి అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా మంగళవారం మండల కేంద్రంలో అమిత్‌షా దిష్టిబొమ్మను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దహనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పందుల రాజా, ఉపాధ్యక్షులు ఆదిమల్ల సైదులు, పొట్టిపాక మహేందర్, మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరిముల్లా, పగిడిపాటి సత్తయ్య, కొండ ఏడుకొండలు పాల్గొన్నారు.

బస్సుయాత్ర ప్రచార పోస్టర్ల ఆవిష్కరణ

నల్లగొండ టౌన్ : ఆశావర్కర్లకు వేతనం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం పట్టణంలో నిర్వహించే బస్సుయాత్ర సభను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని లైన్‌వాడి, మాన్యంచెల్క, పానగల్ అర్బన్‌హెల్త్ సెంటర్లలో బస్సుయాత్రకు సంబంధించిన సభ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్లకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అవుట రవీందర్, చింత వజ్రమ్మ, ఎడవెల్లి ప్రేమలత, సీహెచ్ వీరభద్రమ్మ, రేణుక, సౌజన్య, సంధ్య, సరిత ఉన్నారు.

చిట్యాల : ఆశావర్కర్లకు నెలకు రూ.18వేల వేతనం అందించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశావర్కర్‌ల సమస్యల సాధనకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బస్సు జాతా బుధవారం నల్లగొండకు వస్తున్న సందర్భంగా రూపొందించిన ప్రచార పోస్టర్లను మంగళవారం మండల కేంద్రంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఆశావర్కర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారితోషికం ఇవ్వకుండా వివిధ రకాల సర్వేలతో పాటు ఇతర పనులను అప్పచేబుతూ శ్రమదోపిడీకి గురి చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షురాలు జయమ్మ, సైదమ్మ, సునీత, రేణుక, కవిత, విజయ, రజిత, పుష్ప, నీరజ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం దళారికి జరిమానా

కనగల్ : బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన రేషన్ బియ్యం దళారికి తహసీల్దార్ బి.పద్మ మంగళవారం రూ.లక్ష జరిమానా విధించారు. ఎస్ఐ విష్ణుమూర్తి తెలిపిన ప్రకారం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన రేషన్ బియ్యం దళారి కొంపెల్లి వెంకన్న బియ్యం అక్రమ రవాణా కేసులో ఇటీవల తహసీల్దార్‌కు బైండోవర్ చేశారని, అతడు బైండోవర్ నిబంధనలు ఉల్లంఘిస్తూ ఈ నెల 19న రేషన్ బియ్యం రవాణా చేస్తూ మరోసారి పట్టుబడ్డాడని దీంతో తహసీల్దార్ ముందు హాజరు పరచగా వెంకన్నకు రూ.లక్ష జరిమానా విధిస్తూ తహసీల్దార్ నోటీసులు జారీ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి



సుఖేందర్‌రెడ్డిని కలిసిన జర్నలిస్టులు

నల్లగొండ రూరల్ : జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు తనవంతు కృషి చేస్తానని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆయన నివాసంలో నల్లగొండ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల ఇంటి స్థలాల విషయమై మంత్రి కోమటిరెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డిల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. కలిసిన వారిలో ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పులిమామిడి మహేందర్‌రెడ్డి, గాదె రమేష్, టీయుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు సర్వారి జానయ్య, దండంపల్లి రవికుమార్, ఉబ్బని సైదులు, జిన్నె శ్రీనివాసరెడ్డి, రమేష్, మధు, విజయ్ ఉన్నారు.

అనుమతి లేని వెంచర్‌లో హద్దురాళ్లు తొలగింపు

నార్కట్‌పల్లి : మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామపంచాయతీ రెవెన్యూ శివారులో అనుమతి లేకుండా చేసిన ఓ వెంచర్‌పై మంగళవారం అధికారులు చర్యలు చేపట్టారు. గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 139, 143లో సుమారు 24ఎకరాలలో 10సంవత్సరాల క్రితం ఓ వెంచర్ ఏర్పాటు చేశారు. నిర్వాహకులు వెంచర్‌కు గ్రామ పంచాయతీ అనుమతి తీసుకోకుండా అందులోని ప్లాట్లను విక్రయించారు. దీనిపై అందిన ఫిర్యాదులతో ఎంపీడీఓ కె.ఉమేశ్‌చారి, ఎంపీఓ సుధాకర్ వెంచర్‌ను పరిశీలించారు. ఎలాంటి అనుమతి లేదని, అమ్మడం, కొనడం చేయకూడదని హెచ్చరిక ఫ్లెక్సీను ఏర్పాటు చేశారు. అనంతరం లే అవుట్‌లోని ప్లాట్ల హద్దురాళ్లను జేసీబీతో తొలగింపజేశారు. అదే విధంగా మండలంలోని జువ్విగూడెం, ఎనుగులదోరి గ్రామంలో కూడా వెంచర్లు ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం వచ్చిందని, త్వరలో పరిశీలించి హద్దురాళ్లు తొలగిస్తామని తెలిపారు. వారి వెంట ఎల్లారెడ్డిగూడెం పంచాయతీ కార్యదర్శి కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

క్రిస్మస్ వేడుకలు ప్రారంభం



క్లాక్ టవర్ సెంటర్‌లో విద్యుత్ దీపాల వెలుగుల్లో తెలుగుబాప్టిస్ట్ చర్చి



నల్లగొండలోని మిషన్ కాంపౌండ్ చర్చిలో కొవ్వొత్తులు వెలిగిస్తున్న క్రైస్తవులు



నకిరేకల్ : మాస్టర్ మైండ్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకల్లో చిన్నారులు





నల్లగొండలోని మరియామాత చర్చిలో సందేశమిస్తున్న మత పెద్దలు, ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు